తెలుగు అధ్యాపకుల గౌరవ ఉపాధ్యక్షునిగా నల్లా

ప్రజాశక్తి-అమలాపురం

తెలుగు రాష్ట్రాల తెలుగు అధ్యాపక సంఘం గౌరవాధ్యక్షునిగా పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు, తెలుగు సీనియర్ అధ్యాపకులు డాక్టర్ నల్లా నరసింహమూర్తి తిరిగి ఎన్నికయ్యారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయనను తిరిగి నియమించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షుడు డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ మహిళా కన్వీనర్ కొల్లి రమావతి, జిల్లా గౌరవాధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు వెంకటరాజు, కోనసీమ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ బివివి సత్యనారాయణ, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రఘు, ప్రొఫెసర్ డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, ప్రొఫెసర్ డాక్టర్ శ్రీపాద రామకృష్ణ, పసలపూడి సతీష్, మెండి కమల నరసింహ మూర్తిని అభినందించారు.

డ్రాగన్ ఫ్రూట్స్ సాగుపై రైతుల ఆసక్తి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

డ్రాగన్ ఫ్రూట్స్ పంటలు పండించడంపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. మన దేశానికి సరిహద్దులో ఉన్న చైనాలో ఈ పంట బాగా పండిస్తారు. ఈ పంటను డ్రాగన్ ఫ్రూట్స్ పేరుతో ఇండియాకి దిగుమతి అవుతున్నాయి. ఇటీవల కాలంలో ఈ ఫ్రూట్‌ను ఎక్కువగా ప్రజలు తినడంతో ఈ పంట పండించేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని రాయలసీమ, అనంతపూర్ జిల్లాలలో ఈ పంటను ఎక్కువగా మెట్ట ఏరియాలో పండిస్తున్నారు. ఈ ఫ్రూట్స్ ఎక్కువగా ప్రజలు తినడంతో రైతులు ఈ పంట ఆసక్తిగా పండిస్తున్నారు. కోనసీమ జిల్లాలోని ఆత్రేయపురం మండలంలో వాడపల్లి గ్రామం ఇసుక మట్టి నేలలో ఈ పంటలు బాగా పండుతున్నాయి. వివరాల్లోకి వెళితే కోనసీమ జిల్లాలోని కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం, రావులపాలెం, ఆలమూరు, కొత్తపేట మండలాలలో 28 వేల ఎకరాల్లో రైతులు ఉద్యానవన పంటలు పండిస్తున్నారు. ఇందులో ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి గ్రామానికి చెందిన 1 ఎకరం 50 సెంట్లలో డ్రాగన్ ఫ్రూట్స్ పండిస్తున్నాడు. దీనిపై రైతుకు ఆదాయం కూడా గణనీయంగా రావడంతో మిగతా రైతులు కూడా ఈ పంటను వేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఉద్యానవన పంటలకు ప్రకృతి విపత్తులు భయం ఉండడంతో ఈ డ్రాగన్ ఫ్రూట్స్ పంటకు తుపాను వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండకపోవడంతో రైతులు పంట వేసేందుకు ముందుకు వస్తున్నారు. ఈ పంట వేసేందుకు ఎకరానికి రూ.9 లక్షల వరకు పెట్టుబడి అవడంతో రూ.3 లక్షల వరకు ఉద్యానవన అధికారులు రాయితీ అందిస్తున్నారు. ఈ పంట వేసేందుకు ఎక్కువగా నీరు అవసరం లేకపోవడంతో డ్రిప్ ద్వారా నీరు అందించేందుకు ఉద్యానవన శాఖ అధికారులు డ్రిప్ పైపులను 90 శాతం రాయితీపై ఇస్తున్నారు. ఈ పంటకు ఉష్ణోగ్రత చల్లగా ఉండాలి. దీనికోసం రైతులు వేసవిలో డ్రాగన్ ఫ్రూట్స్ పంట ఎండ వేడికి తట్టుకునేలా ఎప్పుడు పంట తడిసేలా నీరు వెదజల్లేలా ఏర్పాటు చేసుకుంటున్నారు.

ఆత్రేయపురంలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్స్ పొలం

పంట దిగుబడి ఆశాజనకంగా ఉంది

1 ఎకరం 50 సెంట్లలో రూ.12 లక్షలు ఖర్చు చేసి డ్రాగన్ ఫ్రూట్స్ తోటను వేశాము. ఒక సంవత్సరం ఆరు నెలల తరువాత పంట చేతికి అందివచ్చింది. ఫ్రూట్స్ కేజీ రూ.120 నుంచి రూ.150 వరకు ధర పలుకుతుంది. గత సంవత్సరం రూ.మూడు లక్షల వరకు ఆదాయం వచ్చింది పంట దిగుబడి బాగానే ఉంది. ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురవడంతో పంటకు వైరస్ సోకి దిగుబడి తగ్గింది.

- ఏపుగంటి సతీష్, రైతు, వాడపల్లి.

డ్రాగన్ పంటకు రాయితీ అందిస్తాం

డ్రాగన్ పంటకు రాయితీ అందిస్తాం

ఇటీవల కాలంలో రైతులు డ్రాగన్ ఫ్రూట్స్ పంటను వేసేందుకు ఆసక్తి చూపుతున్నారు దీంతో ఉద్యానవన శాఖ నుంచి ఎకరానికి రూ.మూడు లక్షల వరకు సబ్సిడీ ఇస్తున్నాము. అలాగే డ్రిప్ కూడా 90 రాయితీతో అందిస్తున్నాం. ఆసక్తిగల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- జి.కోటేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారి, ఆత్రేయపురం.

ఒఎన్‌జిసి గ్యాస్ లీక్ బాధితుల నిరసన

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండలంలో ఒఎన్‌జిసి కార్యకలాపాలకు వ్యతిరేకంగా బుధవారం ఉప్పూడి గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఒఎన్‌జిసి డ్రిల్లింగ్ సైట్‌కు వెళ్లే భారీ వాహనాల దారికి అడ్డంగా శిబిరం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. స్థానిక సర్పంచ్ రంబాల రమేష్ ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప్పూడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. 2005లో ఉప్పూడి గంటి వారిపేట సమీపంలో ఒఎన్‌జిసి రైతు వద్ద భూములు లీజుకు తీసుకుని డ్రిల్లింగ్ కార్యకలాపాలు నిర్వహించి 2019 సంవత్సరం వరకు రైతులకు లీజు కూడా చెల్లించారు. అనంతరం ఆ డ్రిల్లింగ్ పాయింట్‌ను మూసివేసి ఉంచారు. 2020వ సంవత్సరంలో మూసివేసిన డ్రిల్లింగ్ పాయింట్ నుంచి గ్యాస్ లీకేజి పెద్ద కలకలం రేగింది. దీంతో అప్పటి వైసిపి ప్రభుత్వ హయాంలో గ్రామంలో జరిగిన గ్యాస్ లీక్ కారణంగా నష్టపోయిన రైతులను, గృహస్తులను ఆదుకుంటామని అప్పుడు హామీ ఇచ్చినప్పటికీ నేటికీ అవి నెరవేయలేదని ఇప్పటికైనా తక్షణమే గ్రామస్తులను ఆదుకోవాలంటూ నినాదాలు చేసారు. ఉప్పూడి గ్రామంలో ఆర్.అండ్ బి రహదారి చెంతన సుమారు నాలుగున్నర ఎకరాలు భూమిని ఒఎన్‌జిసి చమురు సంస్థ గతంలో లీజుకు తీసుకుంది. ఇక్కడ తమ కార్యకలాపాలను నిలిపివేసిన తరువాత గత ఐదు సంవత్సరాల నుండి తమ వద్ద లీజుకు తీసుకున్న భూములకు లీజు చెల్లించడంలేదంటూ రైతులు వాపోయారు. గ్యాస్ లీకు అయిన తరవాత చమురు సంస్థ ప్రతినిధులు గ్రామంలో నివాశం ఉంటున్న ప్రతీ రేషన్ కార్డు దారులకు రూ 5,000 చొప్పున ఇస్తామని గతంలో హామీ ఇచ్చి ఇప్పటివరకూ స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిరసన శిబిరంలో పాల్గొన్న గ్రామస్తులు

జిల్లాలో 12 ఇసుక రీచ్‌ల గుర్తింపు

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలోని 12 ఇసుక రీచ్‌లలో నీటి ప్రవాహం తగ్గగానే ఇసుక తవ్వకాలు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో అజెండా అంశాలను అంశాల వారీగా కమిటీ సభ్యులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఆత్రేయపురం, రావులపాలెం, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల్లో ఇసుక తవ్వకాలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని శాఖల అనుమతులతో 12 ఇసుక రీచ్ లను గుర్తించినట్టు తెలిపారు. నీటి ప్రవాహం తగ్గగానే ఇసుక తవ్వకాలు నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత 12 ఇసుక రీచ్‌లలో ఇసుకను తవ్వే ఏజెన్సీలు, కాంట్రాక్టర్ల ఎంపికకు సంబంధించి విధి విధానాలను జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలోని టెండర్ నోటిఫికేషన్ కమిటీ గురువారం లోపు తయారు చేయాలన్నారు. త్వరలోనే టెండర్ నోటిఫికేషను ఇచ్చి గుత్తేదారులను ఎంపిక చేసి రీచ్‌లలో ఇసుకను తవ్వే ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. పట్టా భూముల్లో ఇసుకను తవ్వుకోవడానికి రైతులు దరఖాస్తు చేసుకుంటారని, సంబంధిత భూములను రెవెన్యూ, గ్రౌండ్ వాటర్, రివర్ కన్జర్వేటర్, వ్యవసాయం, మైన్స్ శాఖల అధికారులు సభ్యులుగా ఉన్న జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ పరిశీలించి ఆర్‌డిఒలకు పంపాలన్నారు. ఆయా పట్టా భూముల్లో ఇసుకను తవ్వడానికి కావలసిన అన్ని అనుమతులు వచ్చేలా జిల్లా మైన్స్ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక వెలికితీత, రీచ్‌ల ఆపరేషన్, నిర్వహణ, టాక్స్ అన్నీ కలిపి ఖర్చు ఎంత మేరకు అవుతుందో తదుపరి సమావేశంలో నిర్ణయిస్తామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పౌర సమాజం మనుగడకు ప్రజాస్వామ్యం ఎంతో దోహదం చేస్తుందని ఇండియన్ సోషల్ ఇన్‌స్టిట్యూట్ బెంగుళూరు, ఎపి, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ కరుణారావు పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాకోన్నత పాఠశాలలో ఇండియన్ సోషల్ ఇన్‌స్టిట్యూట్ బెంగుళూరు సహకారంతో పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ముమ్మిడివరం, బాలిక ఆర్గనైజేషన్ అయినవిల్లి, కార్మిలేట్ సిస్టర్స్ ఆఫ్ థెరెస్సా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'రాజ్యాంగం దాని తీరు తెన్నులు' అనే అంశంపై అవగాహన కార్యక్రమం టి.నాగరాజా రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరుణా రావు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలన్నీ ప్రజాస్వామ్య బద్ధంగా పని చేస్తూ యువతను సన్మార్గంలో నడిపేందుకు దోహదపడతాయని వివరించారు. రాజ్యాంగ పీఠిక లోని ప్రధాన అంశాలపై యువతకు చేరే విధంగా స్వచ్ఛంద సంస్థలు కృషి చేయడానికి ముందుకురావడం హర్షణీయం అన్నారు. ఐసిడిఎస్ సిడిపిఒ వి.విమల మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ విధేయత కలిగి ఉండాలని సూచించారు. ఎన్.అబ్బులు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ భారతదేశం అని తెలిపారు. దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు బాలిక ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, ఎం.ఆశీర్వాదం పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మినీ గోకులాలపై పారదర్శకత

ప్రజాశక్తి - ఆలమూరు

పాడి రైతులకు పారదర్శకంగా మినీ గోకులాల కేటాయింపుకు చర్యలు చేపట్టామని వెటర్నరీ ఎడి ఎల్.అనిత తెలిపారు. మండల పరిధిలోని 18 గ్రామాల్లో రైతుల నుంచి మినీ గోకులాల నిర్మాణం కోసం 74 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దీంతో వాటన్నిటినీ ఎన్ఆర్ఇజిఎస్ అధికారులకు పంపినట్టు ఆమె తెలిపారు. 2018లో ఈ పథకం ప్రారంభమై 87 దరఖాస్తులు రాగా, వాటిలో 46 దరఖాస్తులు అర్హతతో ఆమోదం పొందగా, 44 మినీ గోకులాల నిర్మాణం మాత్రమే జరిగాయన్నారు. 2018 తరువాత ఈ పథకాన్ని తిరిగి 2024 నుంచి పశు సంవర్ధక శాఖ పునరుద్ధరించిందన్నారు. దీంతో వచ్చిన 74 దరఖాస్తులను స్వీకరించి వాటిని ఎన్ఆర్ఇజిఎస్ అధికారులకు పంపినట్లు తెలిపారు. ఆమె వెంట వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు డాక్టర్ బి.భాను ప్రసాదరావు, డాక్టర్ వినోద్ కుమార్ ఉన్నారు.

జాతీయ పోటీలకు విద్యార్థులు

ప్రజాశక్తి-రావులపాలెం

రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో ఈ నెల 4న జరిగిన సౌత్ జోన్ అథ్లెటిక్ పోటీల్లో జిల్లా విద్యార్థులు 3 అథ్లెటిక్ జూనియర్ నేషనల్స్‌కు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో రావులపాలెం మండలం ఈతకోటకు చెందిన ఎం.మానస షార్ట్ పుట్, జావెలెన్‌లో, రామచంద్రపురానికి చెందిన బి.భార్గవి హైజప్ ద్వితీయ విభాగంలో, అమలాపురానికి చెందిన ఎం.వెంకట సుధీర్ హైజంప్ విభాగంలో ప్రతిభ కనబరిచారని తెలిపారు. వీరు నేషనల్ స్థాయిలో జరిగే జూనియర్ పోటీల్లో పాల్గొననున్నారని ఎ.రవితేజ తెలిపారు. ఈ సందర్భంగా వివి నాయుడు,ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు అభినందించారు.

కార్టూ'నిజం'



ప్రజల నుండే వసూళ్లు

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం

ప్రజాశక్తి - మామిడికుదురు

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంతో పోరాటాలు చేసిన కాన్షిరామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి కాంద్రేగుల నరసింహులు పేర్కొన్నారు. బిఎస్‌పి ఆధ్వర్యంలో బుధవారం ఆక్విడెక్ట్ దగ్గర ఉన్న కాన్షిరామ్ విగ్రహానికి ఆయన 18వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళ లర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుసుమ శివ శంకర్, పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు తాడి రాంబాబు, మలపర్తి చందు, దాకే విద్యా సాగర్, నేలపూడి లెనిన్, నెల్లి బాలు, ఎం.నాని, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-ముమ్మిడివరం, ఆలమూరు

మద్యం షాపులకు బుధవారం నాటికి 388 దరఖాస్తులు వచ్చినట్లు ముమ్మిడివరం ప్రోహిబిషన్ అండ్ ఎక్సయిజ్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ ఎల్.చిరంజీవి తెలిపారు. ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోలవరం మండలాల పరిధిలో మొత్తం 13 మద్యం షాపులకు బుధవారం సాయంత్రం 5.00 గంటల నాటికి 388 దరఖాస్తులు వచ్చాయని. వీటి ద్వారా ఇప్పటికి రూ.7 కోట్ల 76 లక్షల ఆదాయం వచ్చిందని తెలిపారు.

ఆలమూరు సర్కిల్ పరిధిలోని 20 షాపులకు 231 దరఖాస్తులు అందాయని ఆలమూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఐడి.నాగేశ్వరరావు చెప్పారు. స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 14న డ్రా ద్వారా షాపులు కేటాయింపు జరుగుతుందన్నారు.

దసరా సెలవుల్లో విద్యార్థుల ఇంటర్న్‌షిప్

ప్రజాశక్తి-అయినవిల్లి

వృత్తి విద్యను అభ్యసించడం వల్ల స్వయం ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగు పరుచు కోవచ్చని జిల్లా బాలికా శిశ సంక్షేమ అభివృద్ధి అధికారి ఎంఎకె.భీమారావు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని ముక్తేశ్వరంలో స్థానిక కార్ మెకానిక్ వర్క్ షాపులో ఆటోమోటివ్‌పై ఇంటర్న్‌షిప్ చేస్తున్న ముక్తేశ్వరం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులను కలిశారు. వారికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఆటో మోటివ్ ఇనస్ట్రక్టర్ వై.వెంకటేష్, ప్రధానోపాధ్యాయుడు నిమ్మకాయల గణేశ్వర రావు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు జి.సాయి శ్రీనివాస్ ఉన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

గర్భిణులు నిత్యం పౌష్టికాహారం తీసుకుని వైద్య సలహాలు పాటించడం ద్వారా పుట్టబోయే బిడ్డ తల్లి ఆరోగ్యవంతంగా ఉంటారని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి.విష్ణువర్ధన్ అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అంగర, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు నిర్వహించిన ప్రత్యేక వైద్య పరీక్షల్లో వైద్యాధికారులు విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో 21 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందజేశారు. అనంతరం గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, ఆరోగ్య ఆసరా, ఆసుపత్రిలో ప్రసవాల ప్రాముఖ్యత, ప్రభుత్వం ద్వారా కలిగే ప్రయోజనాలను డాక్టర్ విష్ణువర్ధన్, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు వివరించారు.

మళ్లీ కుంగిన కుండలేశ్వరం ఏటిగట్టు

ప్రజాశక్తి-కాట్రేనికోన

కుండలేశ్వరం సమీపంలో మళ్లీ ఏటిగట్టు కుంగిపోవడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. గడచిన కాలంలో మురముళ్ళ నుండి పల్లంకుర్రు వరకూ ఏటిగట్టును బిటి రోడ్డుగా రూ.కోట్లు వెచ్చించి ఆధునికీకరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల సమయంలో కుండలేశ్వరం పుష్కర రేవు సమీపంలో ఏటిగట్టు కాలవ గట్టు వైపున కృంగిపోయింది. దీంతో అధికారులు ఆ ప్రాంతంలో మరమ్మతు చేసి చేతులు దులుపుకున్నారు. అయినప్పటికీ ఏటిగట్టు కంగిపోయింది. దీంతోకలెక్టర్ మహేష్ కుమార్ కుంగిన ఏటిగట్టును పరిశీలించడంతో ఉన్నతాధికారులు గ్రావెల్‌తో పూడ్చి సరి చేశారు. వేసిన గ్రావెల్ నాణ్యత లేకపోవడంతో ఆ ప్రాంతంలో తిరిగి ఏటిగట్టు మళ్లీ కుంగిపోయింది. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. కుంగిన ఏటిగట్టు ప్రాంతాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.దుర్గాప్రసాద్ పరిశీలించి ఆందోళన వ్యక్తం చేశారు.

కుంగిపోయిన ఏటిగట్టు

28 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

భీమనపల్లి పిహెచ్‌సిలో బుధవారం పిఎంఎస్ఎంఎ కార్యక్రమంలో భాగంగా 28 మంది గర్భిణులకు వైద్యాధికారి డాక్టర్ విష్ణుప్రియ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో ఏడుగురుని హైరిస్క్ ఉన్న వారిగా గుర్తించి అమలాపురం ఏరియా ఆసుపత్రికి పంపించారు. పౌష్టికాహారం, టీకాలు, ఐఎఫ్ఎ మాత్రల వినియోగం, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఆసుపత్రి ప్రసవంపై అవగాహన కల్పించారు. పిహెచ్‌సిలో ప్రసవం సురక్షితమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ, రామకృష్ణ, పిహెచ్ఎన్ శోభారత్నం, హెచ్‌వి, సత్యవతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇ రామారావు, స్టాఫ్ నర్స్ బి.శ్యామల హెల్త్ విజిటర్, టి.మేరీమణి, ఎంఎల్‌హెచ్‌పి కె.రమాదేవి, స్టాఫ్‌నర్స్ జి.నవ్య, లాబ్ టెక్నీషియన్ ఆలీ, ఎఎన్ఎంలు, అంగన్‌వాడి, ఆశాలు పాల్గొన్నారు.

ఇసుక ర్యాంపులను పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని అంకంపాలెం, ఆత్రేయపురం, పులిదిండిలో ఇసుకరాంపులను కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ బుధవారం పరిశీలించారు. ఈ నెల 15వ తేదీ నుంచి ప్రజలకు అందుబాటులో ఇసుక తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఇసుక రాంపులను ఆయన పరిశీలించారు. తహశీల్దారు టి.రాజేశ్వరరావు, ఆర్ఐ భవానీకి పలు సూచనలు ఇచ్చారు. ప్రియ.

ఇఒపిఆర్‌డిగా ఐదం రాజు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల ఇఒపిఆర్‌డిగా ఐదం రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా మండపేట నుంచి ఇక్కడకు ఆయన బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన రాజకుమార్ ఉప్పలగుప్తం మండలం బదిలీపై వెళ్లారు.

నేటి నుంచి బాస్కెట్ బాల్ పోటీలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఈ నెల 10వ తేదీ నుండి అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నామని బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి, రామచంద్రపురం అధ్యక్షులు డాక్టర్ స్టాలిన్ తెలిపారు. సబ్ జూనియర్స్ విభాగంలో జరిగే ఈ పోటీలను రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభిస్తారని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

ప్రజాశక్తి- మామిడికుదురు

ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సర్పంచ్ అడబాల తాతకాపు, వ్యవసాయాధికారి బి.మృదుల అన్నారు. లూటుకుర్రులో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు అధికారులు ఇచ్చే సూచనలు ఎప్పటికప్పుడు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. పంట కాలువల అభివృద్ధితోపాటు పలు అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి జక్కంపూడి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి -మామిడికుదురు

మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు పేద ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరీదేవి పేర్కొన్నారు. మామిడికుదురు సెంటర్లో జక్కంపూడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సూరిశెట్టి బాబి, కటకంసెట్టి ఆదిత్య, కొమ్ముల రాము, బొలిశెట్టి భగవాన్, నెల్లి దుర్గాప్రసాద్, తోరం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

తహశీల్దారుగా సుబ్రహ్మణ్యాచార్యులు

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు తహసీల్దారుగా వైవి.సుబ్రహ్మణ్యాచార్యులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన అడ్డతీగల తహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆచార్యులను కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది, విఆర్‌ఒలు అభినందించారు. ఇచ్చట విధులు నిర్వహించిన మృత్యుంజయ రావు కె గంగవరం బదిలీ అయ్యారు.

గోపాలపురంలో అభివృద్ధిపై సమీక్ష

ప్రజాశక్తి - రావులపాలెం

రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ గ్రామ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూల్స్ చైర్మన్, వైస్ చైర్మన్ కార్యవర్గ సభ్యులు, మైగాపుల రవితేజ, నియోజకవర్గ సాంస్కృతి విభాగం ప్రధాన కార్యదర్శి యాళ్ల మునీశ్వరరావు, కార్యదర్శి నిమ్మకాయల సాయిరామ్, ఎన్‌డిఎ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'కార్తీకదీపారాధనకు ప్రసాద్‌ను ఆహ్వానించరాదు'

ప్రజాశక్తి రామచంద్రపురం

ద్రాక్షారామ పివిఆర్ హైస్కూల్ మూసివేసి రెండేళ్లుగా విద్యార్థులకు విద్యను దూరం చేసిన పైడా జమిందార్ సత్య ప్రసాద్‌ను ద్రాక్షారామంలో కార్తీక దీపారాధనకు పిలువ వద్దని హైస్కూల్ సాధన సమితి విజ్ఞప్తి చేసింది. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో హైస్కూల్ సాధన సమితి సభ్యులు మాట్లాడారు. హైస్కూల్ కోసం పోరాడుతున్న తమపై ప్రసాద్ రూ.50 లక్షల పరువు నష్టం దావా వేసినట్టు తెలిపారు. రూ.కోట్ల విలువైన పివిఆర్ హైస్కూల్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకోవాలని చూసిన ప్రసాద్‌ను ప్రశ్నించడంతో తమపై కేసులు పెట్టడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి కార్తీకదీపం కమిటీ సానుకూలంగా స్పందించిందని హైస్కూల్ సాధన సమితి కమిటీ సభ్యులు ఆళ్ల బుజ్జి తదితరులు తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు

ప్రజాశక్తి-కాట్రేనికోన

గ్రామాలలో జాతర్లను పురస్కరించుకుని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అవినాష్ హెచ్చరించారు. దసరా పండుగను పురస్కరించుకుని తీర ప్రాంత మత్స్యకార గ్రామాలైన పల్లం, నీళ్లరేవు, సిర్రయానం, పోర గ్రామాల్లో జాతరలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, అశ్లీల నృత్యాలు నిర్వహించరాదని గ్రామస్తులకు బుధవారం అవగాహన కల్పించారు. యువతకు ఉపయోగపడే పాటలు పోటీలు నిర్వహించి గ్రామాల్లో మంచి వాతావరణం కల్పించేలా గ్రామ పెద్దలు సహకరించాలని సూచించారు.

రామిరెడ్డికి ఎంఎల్ఎ బండారు పరామర్శ

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెంకి చెందిన పడాల వీర రాఘవరెడ్డి మృతి చెందడంతో ఆయన సోదరుడు రామిరెడ్డిని బుధవారం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పరామర్శించారు. వీర రాఘవరెడ్డి చాలా కష్టపడి పనిచేసే తత్వం గల ఆదర్శ రైతు అని, స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేసుకున్నారు.

ఉద్యోగ మేళాలో 31 మంది ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా వికాస కార్యాలయంలో వైభవ్ జువెలరీ ఉద్యోగాల భర్తీ కోసం ఏర్పాటు చేసిన ఉద్యోగ మేళాలో 172 మంది అభ్యర్థులు హాజరు కాగా 31 మంది అభ్యర్థులు వివిధ కేటగిరీలకు సంబంధించి ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్ అపాయింట్మెంట్ లెటర్లు ఇచ్చారు. ఉద్యోగం పొందిన ప్రతి అభ్యర్థినీ మహేష్ కుమార్ అభినందించారు.

14 నుంచి 20 వరకూ పల్లె పండుగ

ప్రజాశక్తి-అమలాపురం

ఉపాధి హామీ పథకం పనులన్నింటికీ అక్టోబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే పల్లె పండుగ -పంచాయతీ వారోత్సవాల్లో ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం అమలాపురం కలెక్టరేట్లో పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాల కార్యక్రమం నిర్వహణ, ఎస్‌డబ్ల్యు పిసి షెడ్లకు మరమ్మత్తుల నిర్వహణ, పంచాయతీల్లో డంపింగ్ యార్డ్‌కు స్థలాల గుర్తింపు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 14 నుంచి 20 వరకు పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయితీల్లో గ్రామసభలు నిర్వహించి గుర్తించిన పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. జిల్లాలో పరిపాలన అనుమతులు పొందిన పనులకు ప్రజా ప్రతినిధులచే భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ పనులను ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ మధుసూదన్, డిపిఒ శాంత లక్ష్మి, పిఆర్ ఎస్ఇ రామకృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సిహెచ్.కృష్ణారెడ్డి, జిల్లా మైన్స్ అధికారి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రూ.2.47 లక్షల మద్యం సీజ్

ప్రజాశక్తి - కోటనందూరు

తుని రూరల్ మండలం ఎస్.అన్నవరం పంచాయతీ గణపతి నగర్‌లో రూ.2.47 లక్షల విలువ చేసే తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యాన్ని పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..తెలంగాణ రాష్ట్రం ఖమ్మం, వరంగల్ ప్రాంతాల నుంచి ఆంధ్ర రాష్ట్రంలోకి మద్యాన్ని తరలించారని వచ్చిన సమాచారంతో మంగళవారం రాత్రి గణపతి నగర్‌లో ఉన్న సుర్ల గోవిందరావు భవనంపై దాడి చేశారు. తనిఖీలు చేయగా 5,700 మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నామని రూరల్ సిఐ జి.చెన్నకేశవరావు తెలిపారు. తుని రూరల్ కె.వి.మల్లవరం గ్రామానికి చెందిన సుర్ల గోవిందరాజు, పసకలపుల వీరబాబు, నూకరాజు అనే వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసామని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి - పి.గన్నవరం

లంకల గన్నవరం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం సీజ్ చేసినట్లు ఎస్ఐ శివకృష్ణ తెలిపారు. ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా కేసు నమోదు చేసి ట్రాక్టర్ సీజ్ చేశామన్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

భూపాలపట్నంలో రేవ్‌పార్టీ ?

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలోని భూపాలపట్నంలో రేవ్ పార్టీ జరిగినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు..భూపాలపట్నం నుంచి జి.యర్రంపాలెం వెళ్లే రహదారిలో పొలాల మధ్య ఒక విలాసవంతమైన అతిథి గృహం ఉంది. తాడేపల్లిగూడెంకు చెందిన ఒక వ్యక్తి దివాన్‌చెరువు గ్రామంలో నివాసం ఉంటున్నారు. అతని పుట్టిన రోజు సందర్భంగా తాడేపల్లిగూడెం నుంచి వచ్చిన అతని మిత్రులు కొందరు ఈ అతిథిగృహంలో పార్టీ చేసుకున్నారు. కొందరు యువతులు కూడా ఉన్నట్టు సమాచారం. పోలీసులు దాడి చేయడంతో చాలా మంది పారిపోగా ముగ్గురు యువకులు పోలీసులకు చిక్కినట్లు తెలిసింది. అతిథిగృహం వద్ద ఉన్న కారులో కొకైన్ ప్యాకెట్లు, గంజాయి ప్యాకెట్లు దొరికినట్లు సమాచారం. అయితే పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించడం లేదు. దాడి జరిగిందని, దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

వికలాంగులతో ఎంఎల్‌ఎ యనమల దివ్య, తదితరులు

ఉపకరణాల అందజేత

ప్రజాశక్తి - కోటనందూరు

కేంద్ర సామాజిక సాధికారిత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అలిమ్కో సంస్థ సహకారంతో బుధవారం తుని నియోజకవర్గంలో వికలాంగులకు కృత్రిమ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ యనమల దివ్య పాల్గొని మాట్లాడారు. సామాజిక, సాంస్కృతిక విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 343 దివ్యాంగులకు రూ.55.86 లక్షల విలువ చేసే బ్యాటరీ ట్రై సైకిళ్ళు, సాధారణ ట్రై సైకిళ్ళు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్ళు ఉపకరణాలను అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ రాజా అశోక్‌బాబు, నాయకులు రవిశంకర్, యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందరితో చర్చించిన తర్వాతే ఎంఎల్‌సి అభ్యర్థి ఎంపిక

ప్రజాశక్తి - కాకినాడ

కూటమి పార్టీల నేతలతో చర్చించిన తరువాతే పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి అభ్యర్థిని ఎంపిక చేస్తామని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. బుధవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి గోదావరి జిల్లాలకు చెందిన పలువురు ఎంఎల్‌ఎలు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎంఎల్‌సి ఎన్నికలపై చర్చించామని, దీనికి ప్రతి నియోజకవర్గ ఎంఎల్‌ఎ బాధ్యత వహించి పట్టభద్రుల జాబితాను సిద్ధం చేయాలని సూచించామన్నారు. గతంలో వైసిపి పాలనలో ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని, దాన్ని గాడిలో పెట్టేందుకు అనేక రకాల అవస్థలు పడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా నిధులు రావాల్సి ఉందన్నారు. ప్రజలు అర్థం చేసుకుని అంత వరకు ఓపిక పట్టాలని సూచించారు. గడిచిన ఐదేళ్ల టిడిపి హయాంలో 10.2శాతం ఆర్థిక వృద్ధి ఉండగా అది కాస్త ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ కాలంలో మైనస్ నాలుగు శాతానికి పడిపోయిందని అన్నారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ అరాచక వైసిపి ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి సాధించ లేదని, తమ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎంఎల్‌ఎలు వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, నాయకులు చిక్కాల రామచంద్రరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గింజ నాణ్యతకు పొటాష్ అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు రూరల్

గింజ నాణ్యత కోసం పొటాష్ ఎరువును వినియోగించడం మంచిదని ఎఫ్‌టిసి డిడిఎ బివివిఎస్.హరి అన్నారు. బుధవారం పెద్దాపురం మండలంలోని దివిలి రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్‌వివి.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి రైతులు ఎరువులపై అవగాహన పెంచుకుని పంట దిగుబడితోపాటు పంట నాణ్యతను పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు. తాళ్లరేవులోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలను మండల వ్యవసాయ శాఖ అధికారిణి ప్రశాంతి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు గంజా సూరిబాబు, రైతులు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి - రౌతులపూడి

స్థానిక రౌతులపూడి పిహెచ్‌సిలో బుధవారం గర్భిణులకు వైద్యాధికారి జానకిదేవి, వైద్యులు పావని, సునీత ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. రౌతులపూడి గ్రామానికి చెందిన పైల నానాజీ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యుల సాయంతో గర్భిణులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు.

లయన్స్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని ప్రత్తిపాడు సిహెచ్‌సి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య అన్నారు. ప్రతి నెల 9వ తేదీన దూర ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పౌష్టికాహారాన్ని డాక్టర్ సౌమ్య అందజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఇంజనీర్ మోహన్, కార్యదర్శి రెడ్డి నాయుడు, అమరేంద్ర, వెంకటరత్నం పాల్గొన్నారు.

15న కరప మండల సమావేశం

ప్రజాశక్తి - కరప

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 15న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి ఎం.అనసూయ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి అధ్యక్షతన జరిగే ఈ సమావేశం 15వ తేదీ ఉదయం 10:30కు ప్రారంభం అవుతుందని, కావున ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, కార్యదర్శులు, ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

అనుమతి లేకుంటే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - పెద్దాపురం

దీపావళి పండుగ సందర్భంగా అనుమతులు లేకుండా బాణాసంచా తయారు చేసినా, నిల్వ ఉంచినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ మౌనిక హెచ్చరించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. అనుమతులు లేకుండా దీపావళి మందు గుండు సామాన్లు విక్రయాలు జరపకూడదన్నారు. తప్పనిసరిగా ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.P. No. 74/2023 in O.S. No. 455/2015

Between:
అనంతరపు గాంధీ ...డిక్రీ హోల్డర్
AND
1) నీతిపూడి దేవి, W/o. (లేటు) శాంతి విల్సన్, వయస్సు 53 సం॥లు, హిందూవు, డో.నెం. 46-16-7, నివేదిత విహార్ కిపోర్ దగ్గర, దానవాయిపేట, రాజమహేంద్రవరం
2) నీతిపూడి కిరణ్ అనే దుర్గ S/o. (లేటు) శాంతి విల్సన్, వయస్సు 29, -do-, -do-
3) నీతిపూడి కృప D/o. (లేటు) శాంతి విల్సన్, వయస్సు 29, -do-, -do-
...1, 2, 3 జడ్జిమెంట్ డెటర్/ డిఫెండెంట్స్

పై నెంబరు E.P (గంధంలో డిక్రీ హోల్డర్ (IA 1188/2015 in O.S. 455/2015) లో నీతిపూడి శాంతి విల్సన్ గారి డెత్ బెనిఫిట్స్ Attach చేయుచున్నారు. సదరు Attach అయిన అమౌంట్‌ని కోర్టుకు పంపమని పై E.P. (గంధము దాఖలు చేయడమైనది. సదరు E.P. గంధంలో 3వ జడ్జిమెంట్ డెటర్ నీతిపూడి కృప అయిన మీకు పలుమార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 24-10-2024 సం॥ర౦ తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P. లో మీ అభ్యంతరాలు తెలుపుకోవలెను. లేనియెడల సదరు E.P. ను మీకు వ్యతిరేకముగా కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎం.సూర్యమోహనరావు
అడ్వకేట్, రాజమండ్రి
రాజమండ్రి
08-10-24 సెల్:9494008816

పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా గ్రామస్థాయిలో చేపట్టిన పనులను వంద శాతం పనులు పూర్తి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర యాక్షన్ ప్లాన్ అనుగుణంగా పనులు చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలో ఈ ఏడాదిలో చేసే అభివృద్ధి పనుల వివరాలు, ఆయా గ్రామాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ వివివిఎస్.లక్ష్మణ రావు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, సిపిఒ పి.త్రినాథ్, డిపిఒ వి.రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మద్యం షాపుల కోసం 145 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 19 మద్యం షాపులకు సంబంధించి బుధవారం సాయంత్రానికి 145 దరఖాస్తులు అందాయని ఎక్సైజ్ సిఐ దుర్గా అర్జున్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 6 షాపులకు 46 దరఖాస్తులు, మండల పరిధిలోని 5 షాపులకు 14, గండేపల్లి మండలంలో 3 షాపులకు 25, జగ్గంపేట మండలంలో 5 షాపులకు 60 దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తుల స్వీకరణకు సమయం పొడిగించినందున 11వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. 12,13 తేదీలలో దరఖాస్తులు పరిశీలిస్తారన్నారు. 14న కలెక్టరేట్‌లో లాటరీ పద్ధతిలో షాపుల కేటాయింపు జరుగుతుందన్నారు.

మద్యాన్ని ఆదాయ వనరుగా చూడటం తగదు

ప్రజాశక్తి - పిఠాపురం

మద్యాన్ని నిషేధించాలని కోరుతున్నా కూటమి ప్రభుత్వం లెక్క చేయకుండా మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తుందని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ అన్నారు. బుధవారం మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో షాపులకు టెండర్లు పిలిచిందన్నారు. మద్య నిషేధం కోసం వివిధ రూపాల్లో ఆందోళన పోరాటం చేస్తున్నామని, కానీ ప్రభుత్వం మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తూ షాపులను పెంచేలా టెండర్లు ప్రకటన చేసిందన్నారు. కొత్తగా ఏర్పాటయ్యే మద్యం షాపులకు ముఖ్యకూడలిలో అనుమతులు ఇవ్వవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోనేటి రాజు, కరణం విశ్వనాథం, బండ విజయబాబు, మద్యపాన వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.

దొడ్ల డెయిరీ సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

గ్రామీణ ప్రాంత పాడి రైతులు దొడ్ల డయిరీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు జిల్లా డయిరీ ప్రొక్యూర్మెంట్ హెడ్ కె.యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిరుపతి గ్రామంలో సామర్లకోట బిఎంసి ఆధ్వర్యంలో దొడ్ల డయిరీ నిర్వహించిన ఉచిత పశు మెగా వైద్య శిబిరం సర్పంచ్ మెయిళ్ళ కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్ల డయిరీ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పశువులకు, పాడి రైతులకు అనేక సేవలు అందిస్తున్నామన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.P. No. 33/2024

Between:
Batta Shanmukha Srinivas, S/o. Satyanarayana, Hindu, aged 47 years, Danavaipeta, beside Haritha Hospital, Rajahmundry, RJCJC. ...Petitioner
AND
1) Samantha Manju Prasad, Father's name: not known, aged 50 years, Civil contractor, main road, Alamuru,
2) Tadi Nagaraju Father's name : not known, Hindu, aged 65 years, retired Paper Mill Employee, Lalitha Nagar, near Vinayaka Temple, Rajahmundry
3) Vattikuti Anantha Lakshmi C/o.Bhaskara Rao, Hindu, aged 50 years, Office Attender, Main Road, Raghudevapuram, Seethanagaram mandal,
4) Chintapalli Koteswara Rao, Father's name: not known, Hindu, aged 44 years, LIC Agent, Main Road, Alamuru
5) Chittala Nageswara Rao, Father's name : not known, Hindu, aged 63 years, Retired AP Paper Mills Employee, Sri ram nagar, Rajahmundry
6) Kolluri V Prakasam, Father's name : not known, Hindu, aged 70 years, Ramraj Shopping Mall, Main Road, Tuni
7) Ch.S.R.Prasad Sastry, Father's name : not known, Hindu, aged 58 years, Agri gold business, Aryapuram, near state bank, Rajahmundry
8) U.V.Kumar, Father's name: not known, Hindu, aged 45 years, Share market business, near Venkateswara market, behind Reliance Petrol Bunk, Rajahmundry
9) Bokka Srinivas, Father's name : not known, Hindu, aged 42years, Electrician, Mallikarjuna Nagar, Rajahmundry
10) Vakkalagadda Trimurthulu, Father's name : not known, Hindu, aged 60 years, Tejo Dharani Real Estates, Aryapuram, near Fire Station, Rajahmundry
